Digital, tmedia.net.in
TMEDIA 11వ వార్షికోత్సవం 2016 - 2026
మీ ఆదరణ... మా ప్రేరణ... ధన్యవాదాలు!
# టీ-మీడియా
tmedia.net.in
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 8
సంచిక :336
పేజీలు : 5
GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN
ఆదివారం 13/09/2026 టీమీడియా మెయిన్ ఎడిషన్ ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

# డిక్లరేషన్‌ను ప్రకటించిన ప్రధాని మోదీ



**⏭ దిల్లీ డిక్లరేషన్‌కు ఆమోదం తెలిపిన అరబ్ దేశాలు**

**టీ మీడియా,సెప్టెంబర్12, ఢిల్లీ బ్యూరో :** సభ్యదేశాల ఆమోదంతో బ్రిక్స్ దిల్లీ డిక్లరేషన్‌ను శనివారం ప్రధాని మోదీ స్వయంగా ప్రకటించారు. భారత్? దైత్యం ఫలితంగా, విభేదాలు పక్కనపెట్టి దిల్లీ డిక్లరేషన్‌కు అరబ్ దేశాలైన ఇరాన్?, యూఏఈ, సౌదీ అరేబియా ఆమోదం తెలిపడం విశేషం. ఈ ప్రకటనకు ముందు జరిగిన చర్చలు చివరి నిమిషం వరకు ఉత్కంఠభరితంగా సాగాయి. ఎందుకంటే ప్రారంభంలో ఇరాన్?, యూఏఈలు కఠిన వైఖరి అవలంభించాయి. బ్రిక్స్ అనేది పూర్తిగా ఏకాభిప్రాయంతో నడిచే కూటమి, కనుక ఏ ఒక్క సభ్యదేశం వ్యతిరేకించినా సరే ఉమ్మడి ప్రకటన నిలిచిపోతుంది. ఇలాంటి తరుణంలో భారత్? అద్భుతమైన దౌత్య విజయం సాధించింది. శనివారం జరిగిన బ్రిక్స్ కూటమి సమావేశంలో సభ్యదేశాలన్నీ ఏకాభిప్రాయంతో ఒక జాయింట్ డిక్లరేషన్?ను ఆమోదించాయి. పశ్చిమాసియా సంక్షోభం విషయంలో ఇరాన్?, యూఏఈ, సౌదీ అరేబియా మధ్య తీవ్రమైన విభేదాలు ఉన్నప్పటికీ, తెరవెనుక జరిగిన వరుస చర్చల ఫలితంగా ఈ ప్రతిష్టంభనకు తెరపడింది. దీనితో ప్రధాని నరేంద్ర మోదీ శనివారం ఈ జాయింట్ డిక్లరేషన్ ఆమోదం పొందినట్లు తాజాగా అధికారికంగా ప్రకటించారు.

**పాత వ్యవస్థలు ఇక పనికిరావు!**

ఈ బ్రిక్స్ సదస్సు ప్రారంభ సెషన్ ముగిసిన తర్వాత ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు జిన్?పింగ్?తో కరచాలనం చేస్తూ కనిపించారు. సదస్సు ముగింపు ఉపన్యాసంలో మోదీ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. “మారుతున్న ప్రపంచాన్ని పాతపడిపోయిన వ్యవస్థలు నడపలేవు. నేటి చర్చల ద్వారా ఈ విషయం స్పష్టమైంది. ప్రాతినిధ్యం, స్పందన, నియమ నిబంధనల రూపకల్పనలో కచ్చితంగా సంస్కరణలు అవసరం. అలాగే భవిష్యత్తు సాంకేతిక పరిజ్ఞానాల అభివృద్ధిలో, వాటి నియంత్రించే నిబంధన రూపకల్పనలో గ్లోబల్ సౌత్? దేశాలకు (మిగతా 2లో)

# భక్తితో గణనాథుడిని పూజిద్దాం



**⏭ నిర్వాహకులతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ**

**టీ మీడియా,సెప్టెంబర్12, హైదరాబాద్ బ్యూరో :** గణేశ్? ఉత్సవాలు ముగిసే వరకు మున్సిపల్, పోలీస్ శాఖ నిరంతర పర్యవేక్షణ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్?లో కంట్రోల్ రూం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అసెంబ్లీ ఆవరణలోని శాసనమండలి కాన్ఫరెన్స్ హాల్‌లో హైదరాబాద్?లో గణేశ్ ఉత్సవ ఏర్పాట్లపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం రేవంత్ పలు కీలక సూచనలు చేశారు. గణేశ్ ఉత్సవాల పర్యవేక్షణ, సమన్వయానికి ప్రత్యేక అధికారులను నియమించాలని ఆదేశించారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా జాగ్రత వహించాలని సూచించారు. ఇందుకు నిర్వాహకుల నుంచి సహకారం ఉండాలన్నారు. హైదరాబాద్ ప్రశాంతంగా ఉంటేనే పెట్టుబడులు వస్తాయని అన్నారు. సమస్యలు ఏమున్నా పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

**ఉచిత విద్యుత్ పొందాలి**

దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో గణేశ్ మండపాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మండప నిర్వాహకులు సంబంధిత అధికారుల వద్ద దరఖాస్తు చేసుకుని ఉచిత విద్యుత్ పొందాలని సూచించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత సంప్రదాయాన్ని పునరుద్ధరించామన్నారు. సమస్యలు తెలుసుకునేందుకు స్వయంగా తానే సమీక్ష నిర్వహిస్తున్నామన్నారు. మండపాలకు అతిథులను ఆహ్వానిస్తే నిర్వాహకులు ఆ వివరాలు స్థానిక కమిషనరేట్?కు అందించాలని సూచించారు. ఊహించని పరిణామాలు జరిగినపుడు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకునేందుకు ఆ సమాచారం ఉపయోగపడుతుందని ఆయన వివరించారు.

**సమాచారం ముందుగానే ఇవ్వాలి**

ఎక్కడెక్కడ మండపాలు ఏర్పాటు చేస్తున్నారో ముందుగానే సమాచారం అందిస్తే పోలీసులకు ట్రాఫిక్, బందోబస్తు నిర్వహణకు సులభంగా ఉంటుందని రేవంత్ రెడ్డి అన్నారు. అభివృద్ధి చేస్తున్న చెరువుల వద్ద బతుకమ్మల కుంటలు ఏర్పాటు చేసినట్లే గణేశ్ నిమజ్జనాలకు అనుగుణంగా నిర్మాణ సమయంలోనే జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చెరువుల వద్ద చుట్టూ క్రేన్స్ ఏర్పాటుకు అనుగుణంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ రివ్యూకు మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్?, ఎంపీ వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, శ్రీగణేశ్ హాజరయ్యారు.

# పారదర్శక ఎన్నికల వ్యవస్థల్లో భారత్‌ది ఒకటి



**⏭ సీఈసీ జ్ఞానేశ్ కుమార్**

**టీ మీడియా,సెప్టెంబర్12, ఢిల్లీ బ్యూరో :** భారత ఎన్నిక వ్యవస్థపై చీఫ్? ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో ఎన్నికల ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరుగుతోందని అన్నారు. ఓటర్ల జాబితాల తయారీ నుంచి ఓట్ల లెక్కింపు వరకు ప్రతి దశలోనూ ధ్రువీకరణ జరుగుతోందని తెలిపారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు లేదా వారి ఏజెంట్లు నిరంతరం పరిశీలనలో భాగస్వాములవుతున్నారని, అందుకే ప్రపంచంలోనే అత్యంత పారదర్శక ఎన్నికల ప్రక్రియల్లో భారత్‌ది (మిగతా 3లో)

# నిషేధిత భూముల గతంలో ఉన్నదే

**⏭ మంత్రి పొంగులేటి**

**టీ మీడియా,సెప్టెంబర్12, హైదరాబాద్ బ్యూరో :** నిషేధిత భూముల జాబితా కొత్తగా వచ్చింది కాదని, గతంలో ఉన్నదేనని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ భూములను బలమున్నవాడు కొల్లగొట్టకుండా తెచ్చిన చట్టమని వివరించారు. 22ఏ నిషేధిత జాబితా భూముల అంశంపై అసెంబ్లీలో స్వల్పకాలిక చర్చ సందర్భంగా మంత్రి పొంగులేటి సుదీర్ఘంగా మాట్లాడారు.1995లో ఘట్కేసర్ రైల్వేస్టేషన్ భూమిని కూడా ఒకరికి రిజిస్ట్రేషన్ చేశారన్న మంత్రి పొంగులేటి, అలాంటి అక్రమాలు మళ్లీ జరగొద్దనే నిషేధిత భూముల జాబితా తెచ్చారన్నారు. మళ్లీ కేసీఆర్? హయంలో 2016లో కొత్తగా జీవో 121 జారీ చేశారని చెప్పారు. జీవో 121 తీసుకువచ్చి చాలామంది రైతులను నిషేధిత జాబితాలో చేర్చారని ఆరోపించారు. తమ ప్రభుత్వం కొత్తగా నిషేధిత జాబితాలో ఒక్క ఎకరమూ చేర్చలేదని శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజల ఆస్తుల పరిరక్షణే రెవెన్యూ సంస్కరణల లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.



**పొరపాటున 22ఏలో చేర్చారు**

నిషేధిత జాబితాలో ఉండకూడని భూములు కొన్ని ఆనాటి నుంచి ఉన్నాయని పొంగులేటి వివరించారు. బీఆర్ఎస్ హయాంలోనూ అదే కాపీని అప్‌లోడ్ చేశారన్నారు. దానిని అధికారులు ప్రింట్ తీసి మరోసారి అప్‌లోడ్ చేశారని వివరించారు. ఇక్కడే పొరపాటు జరిగిందని చెప్పారు. ఇది మొదటి నుంచీ జరిగిన పొరపాటని మంత్రి అసెంబ్లీలో వెల్లడించారు. ఉమ్మడి ఏపీ హయాం నుంచి వచ్చిన జీవోల ఆధారంగానే ఆ కాపీ రూపొందిందని పొంగులేటి గుర్తు చేశారు.గతంలో కొన్ని భూములను ప్రభుత్వం విక్రయించడం, ప్లాట్లు చేసి ఇవ్వడం జరిగిందని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. విక్రయించిన భూములను అధికారులు (మిగతా 4లో)

# ప్రపంచం గర్వించదగిన మేధావి సీతారాం ఏచూరి



**⏭ సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం**

**టీ మీడియా,సెప్టెంబర్12, హైదరాబాద్ బ్యూరో :** ప్రపంచం గర్వించదగిన మార్క్సిస్టు మేధావి సీతారాం ఏచూరి అని సిపిఎం సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు.స్థానిక కమ్మ కళ్యాణ మండపంలో సిపిఎం అఖిల భారత మాజీ ప్రధాన కార్యదర్శి అమరజీవి సీతారాం ఏచూరి రెండవ వర్ధంతి సభ జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ముందుగా సీతారాం ఏచూరి చిత్రపటానికి తమ్మినేని వీరభద్రం బండారు రవికుమార్ పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం తమ్మినేని మాట్లాడుతూ ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిన ప్రతిసారీప్రజల పక్షాన నిలబడి ప్రశ్నించిన గొంతు,లౌకికవాదంపై దాడి జరిగిన ప్రతిసారీ గట్టిగా ప్రతిఘటించిన స్వరం కార్మికులు, రైతులు, పేదలు,అణగారిన వర్గాల హక్కుల కోసనిరంతరం పోరాడిన ఎర్రజెండా నాయకుడు సీతారాం ఏచూరి అని కొనియాడారు.మార్క్సిజాన్ని కేవలం అధ్యయనం చేయకుండా,ఆ సిద్ధాంతాన్ని ప్రజాజీవితంలో ఆచరణకు తీసుకువచ్చిన దార్శనికుడు కామ్రేడ్ సీతారాం ఏచూరి అన్నారుడాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చేసిన ఒక ముఖ్యమైన హెచ్చరికను తరచూ ప్రస్తావించేవారనీ (మిగతా 3లో)

# భారత్, చైనా కలిసి నడవాలి



**⏭ జిన్‌పింగ్‌తో భారత ప్రధాని మోదీసమావేశం**

**టీ మీడియా,సెప్టెంబర్12, ఢిల్లీ బ్యూరో :** బ్రిక్స్ సదస్సులో పాల్గొనేందుకు దిల్లీకి వచ్చిన చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో భారత మండపంలో ప్రధాని నరేంద్ర మోదీ భేటీ అయ్యారు. ఈ క్రమంలో (మిగతా 2లో)

# ఉత్తమ వైద్య సేవలు అందించాలి



● జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**టీ మీడియా,సెప్టెంబర్12, మధిర:**

ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రతి రోగికి సకాలంలో నాణ్యమైన, వైద్య సేవలు అందేలా అధికారులు, వైద్యులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.శనివారం మధిర పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, వైద్యులు, సిబ్బంది హాజరు, ఓపీ సేవలు, ల్యాబ్ పరీక్షలు, ఔషధాల లభ్యత, వార్డుల నిర్వహణ, రోగుల నమోదు విధానం, పారిశుధ్య నిర్వహణ, పరిశుభ్రత తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. చికిత్స పొందుతున్న రోగులు, బంధువులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్ వారికి అందుతున్న వైద్య సేవలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూలి, ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే ప్రతి ఒక్కరికి నాణ్యమైన, ఉచిత వైద్య సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని, ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులపై పూర్తి విశ్వాసంతో సేవలు పొందేలా వైద్యులు, సిబ్బంది కృషి చేయాలని తెలిపారు.రోగులకి సకల సౌకర్యాలు ఉండాలని మధిర హాస్పిటల్లో అన్ని వైద్య సేవలు దొరుకుతాయనే విశ్వాసాన్ని నమ్మకాన్ని మధిర ప్రజలకే కాకుండా చుట్టుపక్కల నియోజకవర్గం ప్రజలకి కల్గించాలని అన్నారు.వాతావరణం పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సీజనల్ వ్యాధులు, దోమల ద్వారా వ్యాపించే జ్వరాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల్లో పరిశుభ్రతపై విస్తృత అవగాహన కల్పించడంతో పాటు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.అంతకు ముందు మధిర మండలం కేంద్రంలో నూతనంగా మూడు కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కాలేజ్, నాలుగు కోట్ల అంచనా వ్యయంతో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ అదనపు భవనం నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం మధిర మండలంలోని సిరిపురం గ్రామంలో నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవనం నిర్మాణ పనులు, అలాగే ఐటిఐ భవనం, ఏఐటీసీ సెంటర్ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. గుర్తించిన ప్రాధాన్యత పనులు త్వరితగతిన నాణ్యత తో పూర్తి చేయాలని, సమస్యలుంటే పై అధికారుల దృష్టికి తేవాలని, జిల్లా యంత్రాంగం పనుల పూర్తిలో పూర్తి సహకారం అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మధిర తహసీల్దారు రాంబాబు, విద్యాశాఖ ఇంజనీరింగ్ అధికారి బుగ్గయ్య, సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# రాజీ మార్గమే రాజ మార్గం..




● జిల్లా ప్రధాన న్యాయమూర్తి, నాగరాజు

**టీ మీడియా,సెప్టెంబర్12, ఖమ్మం లీగల్:**

రాజీ మార్గమే రాజ మార్గమని, రాజీ పడదగ్గ కేసులలో రాజీ పడి, సత్వర న్యాయం పొందాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎం. నాగరాజు తెలుపారు. జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థల ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో 3వ జాతీయ లోక్ అదాలత్‌ను శనివారం ఖమ్మం న్యాయ సేవా సదన్‌లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎం. నాగరాజు ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో 15 లోక్ అదాలత్ బెంచ్‌ల ఏర్పాటు చేసినట్లు, ఇందులో ఖమ్మం హెడ్ క్వార్టర్ లో 9, సత్తుపల్లిలో 3, మధిరలో 3 బెంచ్ లు ఉన్నాయని అన్నారు. ప్రజలకు వేగంగా, సమర్థవంతంగా న్యాయం అందించేందుకు వీటిని ఏర్పాటుచేశామన్నారు. సివిల్ కేసులు, కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, మోటార్ వాహన ప్రమాద పరిహార కేసులు, బ్యాంక్ రికవరీ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, కుటుంబ/వైవాహిక వివాదాలు, ప్రీ-లిటిగేషన్ కేసులు, వినియోగదారుల వివాదాలు, రాజీపడదగ్గ కేసులన్నీ లోక్ అదాలత్ లో పరిష్కారం అవుతాయన్నారు. గతంలో నిర్వహించిన లోక్ అదాలత్‌లలో ఖమ్మం జిల్లా న్యాయశాఖ, పోలీసు విభాగం, న్యాయవాదుల సహకారంతో తెలంగాణ రాష్ట్రంలోనే 5వ ర్యాంకు సాధించిందని గుర్తుచేశారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ వంటి మెట్రోపాలిటన్ ప్రాంతాలతో పోటీపడి ఈ స్థాయిని సాధించడం అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, సమాజంలో వివాదాలను పరస్పర అవగాహన, ఒప్పందాల ద్వారా పరిష్కరించుకోవడానికి జాతీయ లోక్ అదాలత్ అత్యంత ప్రాముఖ్యమైన వేదిక అని అన్నారు. పోలీసు శాఖ, బార్ కౌన్సిల్, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, న్యాయధికారులు సమన్వయంతో పనిచేసి లోక్ అదాలత్ ద్వారా గరిష్ట సంఖ్యలో కేసులు పరిష్కారమయ్యేలా చూడాలని అన్నారు. గత లోక్ అదాలత్‌లో దాదాపు 5,800 కేసులు పరిష్కారం కాగా, ప్రస్తుతం 7,800 కేసులు సిద్ధంగా ఉన్నాయని, ఈ సంఖ్యను 10,000 దాటించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పోలీస్ కమిషనర్ వెల్లడించారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, తమ వివాదాలను స్నేహపూర్వక వాతావరణంలో పరిష్కరించుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా లోక్ అదాలత్ లో పరిష్కారం అయిన కేసులకు సంబంధించి చెక్కులను ప్రధాన న్యాయమూర్తి అందజేశారు.ఈ కార్యక్రమంలో మహిళా కోర్ట్ న్యాయమూర్తి వీ. శీనయ్య, ఎస్సీ, ఎస్టీ కోర్ట్ న్యాయమూర్తి పి.పి. కృష్ణార్జున్, కుటుంబ న్యాయస్థానం న్యాయమూర్తి మహేష్ నాథ్, బార్ కౌన్సిల్ సభ్యులు మందడపు శ్రీనివాస రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు యడ్లపల్లి రమేష్, జిల్లా న్యాయసేవా సంస్థ కార్యదర్శి దేవీ మానస, న్యాయమూర్తులు కల్పన, శివరంజని, మురళీమోహన్, జ్యోతిర్మయి, రజని, బిందుప్రియ, ప్రవీణ్, నాగలక్ష్మి, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, ప్యానెల్ అడ్వకేట్లు, వివిధ శాఖల అధికారులు, బ్యాంకింగ్/ఇన్సూరెన్స్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# డిక్లరేషన్‌ను ప్రకటించిన ప్రధాని మోదీ

(మొదటి పేజీ తరువాయి)

సమాన భాగస్వామ్యం ఉండాలని మేము నొక్కి చెప్పాము. నిర్ణయాలకు, వాటి ఫలితాలకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని- భాగస్వామ్యం, ఉమ్మడి కార్యాచరణ ద్వారా మాత్రమే పూడ్చగలం. ఈ రోజు ఆమోదించిన దిల్లీ డిక్లరేషన్? మన ఉమ్మడి సంకల్పానికి ఒక స్పష్టమైన దిశానిర్దేశం చేస్తుంది. ఈ తీర్మానాలను ఆచరణాత్మక ఫలితాలుగా మార్చవలసిన బాధ్యత ఇప్పుడు మనందరిపైనై ఉంది" అని మోదీ పేర్కొన్నారు.

భారత్ ఆకాంక్షలకు రష్యా, చైనా మద్దతు

ఐరాస భద్రతా మండలిలో నిర్మాణాత్మక మార్పులు, ఆఫ్రికా, ఆసియా, లాటిన్ అమెరికా దేశాలకు భద్రతా మండలిలో మెరుగైన ప్రాతినిధ్యం దక్కాలని దిల్లీ డిక్లరేషన్ ఆకాంక్షించింది. ముఖ్యంగా భద్రతా మండలిలో భారత్, బ్రెజిల్ దేశాలకు మరింత పెద్ద పాత్ర దక్కాలన్న డిమాండ్‌కు శాశ్వత సభ్య దేశాలైన చైనా, రష్యాలు తమ మద్దతును పునరుద్ఘాటించాయి. ఐఎంఎఫ్?, ప్రపంచ బ్యాంకుల్లో అభివృద్ధి చెందుతున్న దేశాలకు మరింత ప్రాతినిధ్యం దక్కాలని బ్రిక్స్ కూటమి డిమాండ్ చేసింది.

డాలర్‌కు బదులుగా సొంత కరెన్సీలతో వాణిజ్యం

వాణిజ్యపరంగా ఈ సదస్సులో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. బ్రిక్స్ దేశాల మధ్య వాణిజ్యం డాలర్‌కు బదులుగా స్థానిక కరెన్సీలలోనే ఎక్కువగా జరగాలని, సరిహద్దు చెల్లింపుల కోసం ఆచరణాత్మక పరిష్కారాలను సులభతరం చేయాలని డిక్లరేషన్ పేర్కొంది. ప్రపంచ వాణిజ్య సంస్థ నిబంధనలకు విరుద్ధంగా ఏకపక్షంగా విధిస్తున్న సుంకాలు, బలవంతపు చర్యలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. మరోవైపు ఉగ్రవాదంపై జీరో టాలరెన్స్ ప్రదర్శించాలని పిలుపునిచ్చింది. పహల్గాం ఉగ్రదాడిని బ్రిక్స్ డిక్లరేషన్ తీవ్రంగా ఖండించింది. సరిహద్దు ఉగ్రవాదం, ఉగ్ర నిధులు అరికట్టాలని, ఉగ్రవాద నిర్మూలనలో ద్వంద్వ వైఖరి వీడాలని స్పష్టం చేసింది. అలాగే అణు కేంద్రాలపై జరుగుతున్న దాడులను, పెరుగుతున్న అణ్వస్త్ర ప్రమాదాలను ఖండించింది. అభివృద్ధి చెందుతున్న దేశాలకు అందాల్సిన నిధులను పక్కదారి పట్టిస్తూ, గ్లోబల్ మిలిటరీ ఖర్చులు విపరీతంగా పెరిగిపోవడం పట్ల విచారం వ్యక్తం చేసింది. అలాగే అభివృద్ధి చెందుతున్న దేశాలకు శిలాజ ఇంధనాలు ఇంకా అవసరమేనని స్పష్టం చేస్తూనే, పర్యావరణ అనుకూల ఇంధనాల వైపు మారాలని డిక్లరేషన్ సూచించింది. ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి బ్రిక్స్ స్టార్టప్ ఇన్నోవేషన్ ఫండ్ ఏర్పాటుకు బ్రిక్స్ దేశాలు తీర్మానించాయి. ఆర్థిక, సామాజిక వృద్ధిలో నిర్ణయాధికారులుగా మహిళల పాత్ర అత్యంత కీలకమని న్యూదిల్లీ డిక్లరేషన్ గుర్తించింది.

# రాజీ మార్గమే.. రాజా మార్గము




▶▶| జిల్లా న్యాయ సేవధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్

**టీ మీడియా,సెప్టెంబర్12, భద్రాద్రి కొత్తగూడెం:**

రాజీమార్గమే రాజమార్గమని, రాజీ కాదగిన కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవడం వల్ల కాలం, ధనం ఆదా అవుతాయని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, ఎం. రాజేందర్ అన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ప్రాంగణంలో శనివారం జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కక్షిదారులు పరస్పర అంగీకారంతో వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్ ఒక అద్భుతమైన వేదికని పేర్కొన్నారు. లోక్ అదాలత్‌లో తీసుకునే నిర్ణయానికి ఎలాంటి అప్పీల్ ఉండదని, దీని ద్వారా ఇరువర్గాల మధ్య సామరస్యం పెరుగుతుందని తెలిపారు.రాజీ కుదిరిన బాధితులకు అవార్డు కాపీను అందజేశారు. కక్షిదారులకు పులిహార మరియు మంచినీటి సదుపాయాన్ని ఎస్బిఐ బ్యాంకు వారి సౌజన్యంతో అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్, బి.రవికుమార్,వి.వినయ్ కుమార్ కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం. కిరణ్ ముదుల్కర్,నోడల్ ఆఫీసర్ రాఘవయ్యా న్యాయవాదులు, బ్యాంకు ప్రతినిధులు, కక్షిదారులు మరియు, ట్రాఫిక్ ఎస్ ఐ, సిబ్బంది, కోర్ట్ పి సి లు,కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ కోతలపై రైతుల ధర్నా..



● సబ్‌స్టేషన్ ముట్టడి

**టీ మీడియా,సెప్టెంబర్12,వనపర్తి :**

అప్రకటిత విద్యుత్ కోతలతో పంటలు ఎండిపోతున్నాయని ఆరోపిస్తూ వనపర్తి మండలం నాచహల్లి క్రిష్ణగిరి, పెద్దగూడెం తండా, సవాయిగూడెం గ్రామాలకు చెందిన రైతులు శనివారం సబ్‌స్టేషన్ సమీపంలో ఆందోళనకు దిగారు. వనపర్తి--పెబ్బేరు ప్రధాన రహదారిపై బైఠాయించి విద్యుత్ శాఖకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు.రైతుల ఆందోళన విషయం తెలుసుకున్న విద్యుత్ శాఖ ఏఈ చంద్రశేఖర్ అక్కడికి చేరుకుని సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇస్తూ రైతులను సముదాయించే ప్రయత్నం చేశారు. అయితే డీఈతో మాట్లాడించాలని రైతులు పట్టుబట్టారు. రైతులు మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల్లో రైతులకు 13 గంటల పాటు ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నామని ప్రభుత్వం చెబుతోందని, అయితే క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల మేరకు రైతులకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. . కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు వేసినందుకు రైతులు ఇబ్బందులు పడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఆందోళనలో రైతులతో పాటు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కే మాణిక్యం, సింగిల్ విండో అధ్యక్షులు రఘువరన్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ ధర్మనాయక్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ డేగ మహేష్ రెడ్డి, నాయకులు రవి ప్రకాష్ రెడ్డి, నారాయణ నాయక్, శంకర్ నాయక్, టికె నాయక్, సర్పంచ్ పద్మ వెంకటయ్య, మాజీ సర్పంచ్ బాలకృష్ణ, మహేష్, అంజి, రూప్ల నాయక్, గోవిందు నాయక్,శివ,ఆనంద్, తులసి రామకృష్ణ, శ్రీను, తదితరులు పాల్గొన్నారు .

# భారత్, చైనా కలిసి నడవాలి

(మొదటి పేజీ తరువాయి)

సరిహద్దు వివాదం, వాణిజ్యం సహా పలు అంశాలపై ఇరువురు నేతలు ద్వైపాక్షిక చర్చలు జరిపారు. అనంతరం చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్‌తో దీర్ఘకాలిక, వ్యూహాత్మక ఒప్పందాలు చేసుకుంటామని అన్నారు. అతిపెద్ద దేశాలుగా ఉన్న భారత్, చైనా కలిసి నడవాలని, అనేక విషయాల్లో పరస్పరం సహకరించుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే, ఆధునిక టెక్నాలజీ సాయంతో వేగంగా పురోగతి సాధించాలని అభిప్రాయపడ్డారు.

'ఇరుదేశాలు ఉమ్మడిగా అభివృద్ధి చెందుతాయ్'

గత 12 ఏళ్లలో దిల్లీలో తాను పర్యటించడం ఇది రెండోసారని చైనా అధినేత షీ జిన్‌పింగ్ పేర్కొన్నారు. అదే సమయంలో భారత ప్రధాని మోదీని ఇప్పటివరకు 21 సార్లు కలిశానని గుర్తు చేసుకున్నారు. తత్ఫలితంగా తమ ఇద్దరి మధ్య అనేక ముఖ్యమైన ఏకాభిప్రాయాలు కుదిరాయని స్పష్టం చేశారు. ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశాలుగా, గ్లోబల్ సౌత్‌లో సభ్యులుగా ఇరు దేశాల ఉమ్మడి స్థానాన్ని ఈ సందర్భంగా షీ జిన్‌పింగ్ హైలైట్ చేశారు. మానవాళి ఉమ్మడి భవిష్యత్తు కోసం చైనా, భారత్‌లకు ముఖ్యమైన బాధ్యతలు ఉన్నాయని అభిప్రాయపడ్డారు. చైనా, భారత్‌లు ఒకరి సామర్థ్యాల నుంచి మరొకరు నేర్చుకుంటూ, ఉమ్మడి అభివృద్ధిని సాధించగలవని అన్నారు. భారత్, చైనాలు భిన్నమైన దేశాలు అయినప్పటికీ, ఉమ్మడి అభివృద్ధిని సాధించడానికి పరస్పరం మద్దతు ఇచ్చుకున్నాయి. చైనా, భారత్ ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశాలు. అలాగే గ్లోబల్ సౌత్‌లో కీలకమైనవి. మానవాళికి ఉమ్మడి భవిష్యత్తు కోసం ఈ రెండు దేశాలపై కీలకమైన బాధ్యతలు ఉన్నాయి. నాణ్యమైన సహకారాన్ని ఇరుదేశాలు కొనసాగించాలి. మరింత సమానత్వం, సమ్మిళితత్వం, స్వేచ్ఛాయుతమైన, ఆర్థికంగా ఏకీకృతమైన ప్రపంచం కోసం కృషి చేయాలి. తద్వారా ప్రపంచ శాంతి, స్థిరత్వం, అభివృద్ధికి సానుకూల శక్తిని అందించాలి. ఇరు దేశాలు ఆధునిక టెక్నాలజీ సాయంతో వేగంగా పురోగతి సాధించాలి" అని షీ జిన్‌పింగ్ పేర్కొన్నారు.

నిర్మాణాత్మక చర్చలకు భారత్ సిద్ధం : మోదీ

చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో ద్వైపాక్షిక సమావేశం అనంతరం ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. బ్రిక్స్ సదస్సుకు అధ్యక్షత వహించిన భారత్‌కు చైనా అందించిన మద్దతు, సహకారానికి కృతజ్ఞతలు తెలియజేశారు. షీ జిన్‌పింగ్‌తో పలు అంశాలపై చర్చించానని వెల్లడించారు. నిర్మాణాత్మక చర్చలకు భారత్ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని ప్రకటించారు. "మీకు (జిన్‌పింగ్‌ను ఉద్దేశించి) హృదయపూర్వక స్వాగతం పలకడం నాకు చాలా ఆనందంగా ఉంది. బ్రిక్స్ సదస్సులో మీరు చేసిన సానుకూల వ్యాఖ్యలకు ధన్యవాదాలు. బ్రిక్స్ సమిట్‌కు అధ్యక్షత వహించిన భారత్‌కు చైనా అందించిన మద్దతు, సహకారానికి నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఇప్పుడు మనకు ద్వైపాక్షిక సహకారంపై చర్చించే అవకాశం లభించింది" అని మోదీ స్పష్టం చేశారు.

చివరిసారిగా 2019లో భారత్‌లో పర్యటించిన షీ జిన్‌పింగ్, మళ్లీ ఏడేళ్ల తర్వాత ఇండియా టూర్‌కు వచ్చారు. అంతకుముందు 2016, 2014 జిన్‌పింగ్ భారత్‌లో పర్యటించారు. అయితే, 2020లో గల్వాన్ లోయ ఘర్షణలతో భారత్- చైనా మధ్య సంబంధాలు తీవ్రంగా క్షీణించాయి.

# హైదరాబాద్‌కు 4 కొత్త రైల్వే లైన్లు!



**⏭ ఇకపై నో క్రాసింగ్, నో వెయిటింగ్**

**టీ మీడియా,సెప్టెంబర్12, హైదరాబాద్ బ్యూరో :**

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నుంచి దేశంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లే రైళ్ల వేగం, ఫ్రీక్వెన్సీని పెంచేందుకు మార్గం సుగమం అవుతోంది. కేంద్ర మంత్రివర్గం ఆమోదించిన ఘట్‌కేసర్–కాజీపేట మార్గంలో మూడు, నాల్గో రైల్వే లైన్ల నిర్మాణాన్ని 4 సంవత్సరాల్లో పూర్తి చేయాలని రైల్వే శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. అదే సమయంలో మరో మూడు కీలక మార్గాల్లో రైల్వే లైన్ల విస్తరణ ప్రక్రియ కూడా కీలక దశలో ఉంది. ఈ ప్రాజెక్టులు కార్యరూపం దాలిస్తే హైదరాబాద్ నుంచి నలుదిక్కులా రైలు ప్రయాణ సమయం గణనీయంగా తగ్గడమే కాకుండా సరకు రవాణాకు పరిస్థితులు మరింత అనుకూలంగా మారే అవకాశం ఉంది.

నాలుగు దిశల్లో విస్తరణ

సికింద్రాబాద్, ఘట్‌కేసర్ మధ్య ఇప్పటికే నాలుగు లైన్ల ట్రాక్ ఉంది. ఘట్‌కేసర్–కాజీపేట మార్గంలో మూడు, నాల్గో లైన్లకు తాజాగా ఆమోదం లభించడంతో హైదరాబాద్ చుట్టూ ఉన్న ప్రధాన కారిడార్లలో మల్టీ–ట్రాకింగ్ ప్రక్రియ మరింత వేగం పుంజుకోనుంది.

ముంబయి వైపు

ప్రస్తుతం సనత్‌నగర్–వాడి మార్గంలో రెండు లైన్లు ఉన్నాయి. మూడో, నాల్గో లైన్ల ప్రాజెక్టుకు కొన్ని నెలల కిందటే ఆమోదం లభించింది.

విజయవాడ–విశాఖపట్నం వైపు

కాజీపేట–విజయవాడ మూడో లైన్ పనులు తుది దశకు చేరుకున్నాయి. నాల్గో లైన్ కోసం సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక (డీపీఆర్?) పూర్తయింది.

బల్లార్షా–దిల్లీ వైపు : కాజీపేట–బల్లార్షా మూడో లైన్ పనులు పూర్తయ్యే దశలో ఉన్నాయి. నాల్గో లైన్ కోసం కూడా డీపీఆర్? పూర్తయింది.

# ఒకే నగరం, ఒకే పరిపాలన




**⏭ హైదరాబాద్‌కు క్యూర్-2026 చట్టం**

**టీ మీడియా,సెప్టెంబర్12, హైదరాబాద్ బ్యూరో :**

హైదరాబాద్ మహా నగరంలో వేర్వేరు సంస్థలు, వ్యవస్థలతో అస్తవ్యస్తంగా మారిన పరిపాలనను చక్కదిద్దడమే లక్ష్యంగా క్యూర్(కోర్ అర్బన్ రీజియన్)–2026 బిల్లును ప్రభుత్వం శుక్రవారం శాసనసభలో ప్రవేశపెట్టింది. ఒకే నగరం, ఒకే పరిపాలన, ఒకే చట్టం నినాదంతో ఈ బిల్లు రూపుదిద్దుకుంది. జీహెచ్ఎంసీ–1955 చట్టం స్థానంలో ప్రభుత్వం ఈ క్యూర్? బిల్లు–2026ను ప్రతిపాదించింది. ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న జీహెచ్ఎంసీ, ఎంఎంసీ, సీఎంసీలకు ఈ చట్టం వర్తిస్తుంది. ఇందులో ఐదు భాగాలు, 43 చాప్టర్లు, 319 సెక్షన్లు, 9 షెడ్యూళ్లు ఉన్నాయి. సీఎం ఛైర్మన్‌గా క్యూర్ పరిధికి అత్యున్నత పరిపాలన మండలి, కార్యనిర్వాహక కమిటీ ఛైర్మన్‌గా పురపాలకశాఖ ముఖ్య కార్యదర్శి, మరో పది రకాల కమిటీలు ఈ చట్టంలో ఉంటాయి. జీహెచ్ఎంసీ చట్టంలో మాదిరి పరిపాలనలో నగర పాలక సంస్థనే పరిమితం చేయకుండా పోలీసు, హైడ్రా, జలమండలి వంటి ఇతర శాఖలను ఇందులో భాగస్వామ్యం చేసింది.

అక్రమ నిర్మాణాలపై 4 రకాల చర్యలు

అక్రమ నిర్మాణాల కట్టడికి జరిమానా, కూల్చివేత, సీజ్ చేయడం, సౌకర్యాల నిలిపివేత అనే నాలుగు రకాల చర్యలు ఇందులో ఉంటాయి. సెక్షన్ 94 ప్రకారం అనుమతిలేని భవన నిర్మాణాలు ఉంటే ఆస్తిపన్నుపై 100 శాతం నుంచి 300 శాతం జరిమానా పడుతుంది. భవనం వినియోగాన్ని మార్చినా ఫైన్ విధిస్తారు.సెక్షన్ 164:అనుమతి లేని భవనాలకు జీహెచ్?ఎంసీ కమిషనర్ నోటీసు ఇచ్చిన 15 రోజుల్లో చర్యలు ఉంటాయి. అనుమతిలేని భవనాన్ని యజమాని స్వయంగా కూల్చుకోవాల్సి ఉంటుంది. లేదంటే బల్దియా కూల్చి ఖర్చును ఆస్తిపన్నులో జమచేస్తుంది.సెక్షన్ 165;ప్రజల భద్రత దృష్ట్యా మున్సిపల్ అధికారులు నోటీసు లేకుండానే భవనాన్ని సీజ్ చేసే అధికారం ఉంది.సెక్షన్ 167:నివాసయోగ్యపత్రం లేకపోతే భవనానికి కరెంటు, తాగునీరు, మురుగునీటి కనెక్షన్లు మంజూరు చేయకూడదు.సెక్షన్ 168;అక్రమ నిర్మాణాల రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలని, రిజిస్ట్రేషన్ల చట్టంలోని సెక్షన్ 22ఏ(1)(ఏ) కింద నిషేధిత జాబితాలో చేర్చాలని ముసాయిదా బిల్లు చెబుతోంది. ఆయా కేసుల్లో ప్రజలు బాధితులుగా మారితే జీహెచ్?ఎంసీ కమిషనర్, జిల్లా కలెక్టర్ స్థాయిలో విచారణ జరిపి న్యాయం చేస్తారు.

# పారదర్శక ఎన్నికల వ్యవస్థల్లో భారత్‌ది ఒకటి

(మొదటి పేజీ తరువాయి)

ఒకటని పేర్కొన్నారు. గుజరాత్ యూనివర్సిటీలోని అటల్ కలాం హాల్‌లో శుక్రవారం నిర్వహించిన బూత్ లెవల్ ఆఫీసర్లతో పరస్పర సమావేశం కార్యక్రమంలో సీఈసీ ఈ వ్యాఖ్యలు చేశారు.ఎన్నికల ప్రక్రియకు పునాది ఓటర్ల జాబితానేనని జ్ఞానేశ్ కుమార్ అన్నారు. రాజకీయ పార్టీలు, వారి బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏ) భాగస్వామ్యంతో ఓటర్ల జాబితాలను నిరంతరం పరిశీలిస్తున్నట్లు తెలిపారు. బూత్? లెవల్ అధికారులు (బీఎల్?ఓలు) తమ పరిధిలోని ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారని అన్నారు. లేని వారు, వేరే ప్రాంతానికి తరలిపోయిన వారు మరణించిన వారు, డూప్లికేట్ నమోదులు, విదేశీయుల పేర్లు వంటి అంశాలను గుర్తించాల్సి ఉంటుందని వివరించారు. అదే సమయంలో అర్హులైన ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగిపోకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. 18 ఏళ్లు పూర్తి చేసుకున్న అర్హత కలిగిన ప్రతి భారతీయ పౌరుడి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చూడటం ఎన్నికల యంత్రాంగం బాధ్యత అని పేర్కొన్నారు. యువతకు ఓటు హక్కు లభించిన వెంటనే వారి పేర్లను నమోదు చేసే ప్రక్రియపై బీఎల్ఓలు ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సూచించారు. బీఎల్ఓలు తమ ప్రాంతాల్లోని ఓటర్ల ఇళ్లకు వెళ్లి నేరుగా వివరాలను సేకరించి, అవసరమైన సమాచారాన్ని ధ్రువీకరిస్తున్నారని తెలిపారు. తగిన పత్రాల సమర్పణ, వివరాల మ్యాపింగ్, అవసరమైన చోట విచారణ వంటి ప్రక్రియల ద్వారా ఓటర్ల జాబితాల కచ్చితత్వాన్ని పెంచుతున్నట్లు వివరించారు.

# తప్పిన పెను ప్రమాదం..

**⏭ పూర్తిగా కాలిపోయిన ఆర్టీసీ బస్సు!**

**టీ మీడియా,సెప్టెంబర్12, విశాఖ ;**

విశాఖ జిల్లాలో పెను ప్రమాదం తప్పింది. నెల్లూరు నుంచి ప్రయాణికులతో విశాఖ పట్నం చేరుకున్న ఒక ఏపీఎస్ఆర్టీసీ బస్సులో ఉన్నట్టుండి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. కాసేపట్లోనే ఆ బస్సులు పూర్తిగా కాలిపోయింది. వివరాల్లోకి వెళ్తే.. నెల్లూరులో ప్రయానికులును ఎక్కించుకున్న బస్సులు సుదీర్ఘ ప్రయాణం తర్వాత విశాఖకు చేరుకుంది. అక్కడ ప్రయాణికులు దిగిపోయిన తర్వాత బస్సును పక్కనే ఉన్న వాల్తేరు డిపో వద్ద ఆపారు సిబ్బంది.

అయితే, శనివారం ఉదయం ఒక్కసారిగా బస్సు ఇంజిన్ భాగం నుండి దట్టమైన పొగలు వచ్చాయి, తర్వాత కొద్దిసేపటికే ఆ మంటలు బస్సు మొత్తం వ్యాపించి అది పూర్తిగా కాలిపోయింది. ప్రమాద సమయంలో బస్సులో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. బస్సులో మంటలు చెలరేగుతున్న దాన్ని గమనించిన స్థానికులు సిబ్బంది వెంటనే పోలీసుల కు,అగ్నిమాపక శాఖకు సమాచారం



అందించారు. దీంతో హుటాహుటీన అక్కడికి చేరుకున్న ఫైర్ సిబ్బంది ఫైర్ ఇంజన్ల సహాయంతో మంటలను అదుపు చేశారు.

విషయం తెలుసుకున్న ఆర్టీసీ ఉన్నతాధి కారులు, పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీ లించారు. బస్సులో మంటలు చెలరేగడానికి షార్ట్ సర్క్యూట్ కారణమా లేదా మరేదైనా సాంకేతిక లోపమా, అనే కోణంలో పోలీసులు ఆర్టీసీ సాంకేతిక విభాగం అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ప్రమాదం లో ఎవరికీ ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అధికారులు, ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

# సంగారెడ్డి జిల్లాలో ఘరానా మోసం..

**⏭ స్త్రీనిధి, రుణాల్లో రూ.30 లక్షల అవకతవకలు**

**టీ మీడియా,సెప్టెంబర్12, సంగారెడ్డి ;**

సంగారెడ్డి జిల్లా కంది మండలం పాతకంది గ్రామ సంఘంలో మహిళా సంఘాలకు మంజూరైన స్త్రీనిధి, బ్యాంక్ లింకేజీ రుణాల్లో భారీగా అవకతవకలు జరిగినట్లు తేలింది. వివిధ మహిళా సంఘాల పేర్లపై మంజూరైన రుణాల్లో సుమారు రూ.30 లక్షల మేర నిధులను మాజీ వీవోఏ వినియోగించినట్లు విచారణ నివేదికలో వెల్లడైనట్లు సమాచారం. రుణాల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న మహిళలకు ఈ వ్యవహారం తీవ్ర ఆగ్రహాన్ని కలిగించింది. దీంతో సదురు మహిళా సభ్యులు మంగళవారం కందిలో నిర్వహించిన డ్వాక్రా మహిళా సంఘాల సమావేశంలో అధికారులను నిలదీశారు.

వీవోఏ మార్పు.. వెబ్‌సైట్‌లో నమోదు కాలేదంటూ నివేదిక గత ఏడాది జనవరిలో గ్రామ సంఘం వీవోఏను తొలగించి కుమ్మరి పుష్పలతను కొత్త వీవోఏగా ఎన్నుకున్నట్లు విచారణ నివేదికలో పేర్కొన్నారు. అయితే ఇప్పటి వరకు ఆమె పేరు సెర్ప్ ఐబీ వెబ్‌సైట్‌లో నమోదు కాలేదని గుర్తించినట్లు అధికారులు తెలిపారు. అయినప్పటికీ రూ.50 వేల గౌరవ వేతనం డ్రా చేసి ఆమెకు చెల్లించినట్లు నివేదికలో పేర్కొన్నట్లు సమాచారం.



గ్రామ సంఘ సమావేశాలకు మండల సమాఖ్య నుంచి కమ్యూనిటీ కోఆర్డినేటర్ క్రమం తప్పకుండా హాజరు కాకపోవడం, ఏపీఎం స్థాయిలో సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఈ అవకతవకలకు అవకాశం ఏర్పడినట్లు విచారణ నివేదికలో పేర్కొన్నట్లు తెలుస్తోంది. విచారణలో సుమారు రూ.30 లక్షల మేర అవకతవకలు వెలుగులోకి వచ్చినట్లు అధికారులు గుర్తించినప్పటికీ.. ఇప్పటి వరకు మాజీ వీవోఏపై కఠిన చర్యలు తీసుకోలేదని మహిళా సంఘాల సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మరోవైపు సంబంధిత మహిళా సంఘాలకు కొత్త రుణాల మంజూరు కూడా నిలిచిపోయింది.తమకు రావాల్సిన రుణాలను వెంటనే మంజూరు చేయడంతో పాటు, నిధుల దుర్వినియోగానికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మహిళా సంఘాల సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. తమ ఆర్థిక అవసరాలను తీర్చుకునేందుకు స్త్రీనిధి, బ్యాంక్ లింకేజీ రుణాలపై ఆధారపడుతున్న తమకు ఈ పరిణామం తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందని వారు పేర్కొంటున్నారు. బాధ్యుల పై చర్యలు తీసుకోవాలని మహిళలు డిమాండ్ చేస్తున్నారు.

# దసరా నుంచి కొత్త పెన్షన్లు!

**⏭ ఈ నెల 15 వరకు దరఖాస్తు గడువు**

**టీ మీడియా,సెప్టెంబర్12, హైదరాబాద్ బ్యూరో :**

తెలంగాణలో చేయూత పెన్షన్ల పథకం దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను ఈ నెలాఖరు వరకు కొనసాగించడంతో పాటు ధ్రువీకరణ పత్రాల జారీకి వెసులుబాట్లు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రక్రియను ఈ సెప్టెంబర్?లోనే పూర్తి చేసి, కొత్త పెన్షన్లను జారీ చేయాలని ప్రభుత్వం భావించినా, వివిధ కారణాలతో జాప్యం జరుగుతోంది. ఈ మేరకు దరఖాస్తుల పరిశీలన పూర్తి చేసిన అనంతరం వచ్చే నెల మొదటి వారంలో లబ్ధిదారులను ఎంపిక చేసి దసరా పండుగ నుంచి కొత్త పెన్షన్లను పంపిణీ చేయాలని సర్కారు భావిస్తోంది.

పరిశీలన సమయంలో అందిస్తే

ప్రధానంగా దరఖాస్తుదారులు సర్టిఫికెట్లను పొందడం సమస్యగా మారింది. రాష్ట్రంలో 2.5 లక్షల కొత్త పెన్షన్ల మంజూరుకు ప్రభుత్వం అనుమతించిన విషయం తెలిసిందే. దీనికి అనుగుణంగా ఆగస్టు 9 నుంచి సెర్ప్ దరఖాస్తులను స్వీకరించింది. మొదట్లో దరఖాస్తు గడువును ఆగస్టు 31వ తేదీ వరకే విధించింది. నిర్దేశించిన ధ్రువీకరణ పత్రాలను దరఖాస్తులతో పాటే జత చేయాలన్న నిబంధన ఉండగా, చాలా



మంది అర్హులైన వారికి అవి లభ్యం కాలేదు. దీనిని గమనించిన ప్రభుత్వం దరఖాస్తుల గడువును ఈ నెల 15 వరకు పొడిగించింది. అలాగే ధ్రువీకరణ పత్రాలు లేకుండానే దరఖాస్తు చేయాలని, పరిశీలన సమయంలో వాటిని అందిస్తే సరిపోతుందని ప్రభుత్వం సూచించింది.

ఒంటరి మహిళలకు పెద్ద సమస్య

దరఖాస్తుదారులకు సంబంధించి ప్రధానంగా ఒంటరి మహిళలు సంబంధిత ధ్రువీకరణ పత్రాలు పొందడం ప్రస్తుతం పెద్ద సమస్యగా మారింది. నిబంధనల మేరకు గతంలో పెళ్లయి, విడాకులు పొందిన 18 ఏళ్లు దాటిన వారికి విడాకుల పత్రం లేదా కోర్టు ఉత్తర్వులు ఉండాలి అనే నిబంధన పెట్టారు. ఏడాదికి పైగా ఒంటరిగా ఉన్నట్లు తహసీల్దార్ నుంచి విచారణ రిపోర్టు ఉండాలి. మరోవైపు పెళ్లి కాకుండా ఒంటరిగా ఉండే 30 ఏళ్లు (గ్రామాల్లో), 35 ఏళ్లు (పట్టణాల్లో) దాటిన వారు స్థానిక పంచాయతీ సెక్రటరీ లేదా వార్డు ఆఫీసర్? నుంచి ధ్రువీకరణ పత్రం తీసుకోవాలి. చాలా మంది ఈ సర్టిఫికెట్లు పొందడంలో ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు వితంతువుల విషయంలో భర్త డెత్? సర్టిఫికెట్? పొందడం కూడా తీవ్ర సమస్యగా మారింది.

# ప్రపంచం గర్వించదగిన మేధావి సీతారాం ఏచూరి

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. 'ఒక వ్యక్తి -- ఒక ఓటు' అనే రాజకీయ సమానత్వం మాత్రమే సరిపోదనీ,అది నిజమైన ప్రజాస్వామ్యంగా మారాలంటే 'ఒక వ్యక్తి -- ఒక విలువ' అనే ఆర్థిక, సామాజిక సమానత్వాన్ని కూడా సాధించాల్సి ఉంటుందనీ తెలిపారు. అంటే ప్రతి వ్యక్తికి ఓటు విలువ సమానంగా ఉండటమే కాకుండా సమాజంలో అతని జీవితం, శ్రమ, హక్కులు, అవకాశాలకు కూడా సమాన విలువ ఉండాలనీ ఏచూరి సూచించారని అన్నారు. ప్రజాస్వామ్యం కోసం జరిగే పోరాటం వర్గపోరాటంతో విడదీయ రానిదని ఏచూరి బోధించేవారన్నారు. లౌకిక ప్రజాస్వామ్య భారతదేశ పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడటం కామ్రేడ్ సీతారాం ఏచూరికి మనం అర్పించే నిజమైన నివాళి అన్నారు.సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్ప్రజాస్వామ్య భారత దేశాన్ని,లౌకిక విలువలు కాపాడటంలో ఏచూరి కీలక పాత్ర పోషించారని తెలిపారుఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ఏజే రమేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య అన్నవరపు సత్యనారాయణ ఏం జ్యోతి ఎంబి నర్సారెడ్డి కారం పుల్లయ్య కె బ్రహ్మాచారి

# సీతారాం ఏచూరి కి ఘన నివాళి



**టీ.మీడియా, సెప్టెంబర్12.చింతూరు:** అమరజీవి కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతి చెంది రెండవ ఏడాది ప్రజా సమస్యల పరిష్కారం మే ప్రధాన కర్తవ్యం కమ్యూనిస్టు మార్క్ లిస్ట్ పార్టీ నిర్మాణమే జీవిత లక్ష్యంగా తుది శ్వాస విడిచే వరకు పనిచేసిన మహోన్నత వ్యక్తి కామ్రేడ్ సీతారాం ఏచూరి ఆయనకు చింతూరు మండల కమిటీ రెండో వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పించింది. చింతూరు కేంద్రంలో పార్టీ కార్యాలయం నందు మాజీ పార్టీ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి గారి చిత్రపటానికి పూలదండ వేసి నివాళులు అర్పించారు.అనంతరం పాల్గొన్న కార్యకర్తలను ఉద్దేశించి మండల కార్యదర్శి పల్లపు వెంకట్ నాయకులు సీసం సురేష్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి విద్యార్థుల సమస్యలపై పోరాట మార్గాన్ని ఎంచుకొని ఉన్నత చదువులలో గోల్డ్ మెడల్ సాధించి అనేక ఉద్యోగ అవకాశాలు వచ్చిన ఈ దేశంలోని పేదరిక నిర్మూలన మారక్స్ అమరజీవి కామ్రేడ్ సీతారాం ఏచూరి కి ఘన నివాళి అర్పించారు. చింతూరు కేంద్రంలో పార్టీ కార్యాలయం నందు సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలదండ వేసి నివాళులు అర్పించడం జరిగింది .అనంతరం పాల్గొన్న కార్యకర్తలను ఉద్దేశించి మండల కార్యదర్శి పల్లపు వెంకట్ నాయకులు సీసం సురేష్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి విద్యార్థుల సమస్యలపై పోరాట మార్గాన్ని ఎంచుకొని ఉన్నత చదువులలో గోల్డ్ మెడల్ సాధించి అనేక ఉద్యోగ అవకాశాలు వచ్చిన ఈ దేశంలోని పేదరిక నిర్మూలన మార్క్ లిస్ట్ పార్టీ విధానాలతోటే సాధ్యమవుతుందని నమ్మి విద్యార్థి యువజన కార్మిక సమస్యలపై హైదరాబాదు నుండి ఢిల్లీ వరకు వెళ్లి జాతీయ నాయకులకు మహా మేధావులుగా అనేక జాతీయ సమస్యలపై సుదీర్ఘంగా వివరణాత్మకంగా మాట్లాడే నాయకుడు అన్నారు. ఈ కార్యక్రమంలో చోడ్ దుర్గారావు, రమేష్, పలువు రాములు, కుంజ శ్రీను, కమలేష్, పెద్దలు పాల్గొన్నారు . ఆశయాలను ముందుకు తీసుకునేందుకు ఆయన జీవిత చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవలసిన అవసరం ఉందని అన్నారు సీతారాం ఏచూరి చూపిన బాటను ప్రతి కార్యకర్త పట్టుదలగా ఎర్రజెండా తోడుగా ముందుకు సాగాలని కోరారు ఈ కార్యక్రమంలో చోడ్ దుర్గారావు, రమేష్, పలువు రాములు, కుంజ శ్రీను, కమలేష్, పెద్దలు పాల్గొన్నారు

# ముస్తాబవుతున్న గణనాథుడు

⏭ **వేడుకలకు సిద్ధమవుతున్న మండపాలు**



**టీ మీడియా, సెప్టెంబర్ 12, వైరా, :** వినాయక చవితి వేడుకలకు సమయం దగ్గరపడుతుండటంతో పట్టణంలో పండుగ సందడి నెలకొంది. గణనాథుడి విగ్రహాలను మండపాలకు తరలించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్నారు. ఇప్పటికే పలుచోట్ల మండపాలను ఏర్పాటు చేసి, విద్యుత్ దీపాలు, పూలమాలలు, రంగురంగుల అలంకరణలతో ముస్తాబు చేస్తున్నారు.యువత ఉత్సాహంగా ముందుండి మండపాల అలంకరణ పనులను చేపడుతుండగా.. గణనాథుడి విగ్రహాలకు ప్రత్యేక అలంకరణలు చేస్తూ భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలకు సిద్ధమవుతున్నారు. వినాయకుడి దర్శనం కోసం భక్తులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.విఘ్నాలు తొలగించి.. శుభాలను ప్రసాదించే గణనాథుడి' నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు నిర్వాహకులు చర్యలు చేపడుతున్నారు. దీంతో వైరాలో ఎటుచూసినా "గణపతి బప్పా మోరియా" నినాదాలతో పండుగ వాతావరణం నెలకొంది.

# గణేష్ ఉత్సవాల్లో డీజేలకు నో పర్మిషన్



**టీ మీడియా, సెప్టెంబర్ 12, రామకృష్ణాపూర్:** క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ గణేష్ నవరాత్రుల్లో డీజేలకు అనుమతి లేదని ఆర్కెపి పోలీసులు స్పష్టం చేశారు.శనివారం స్థానిక డీజే ఆపరేటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించిన ఎస్సై జె. శ్రీధర్, అధిక శబ్దంతో ప్రజలకు, విద్యార్థులకు ,వృద్ధులకు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# వర్షం పడిందంటే ..చెరువే



⏭ **పాఠశాల,అంగన్వాడీ కేంద్రం జలమయం**

⏭ **నీటిలో నుంచే చిన్నారుల రాకపోకలు**

**టీ మీడియా,సెప్టెంబర్12,సింగరేణి(కారేపల్లి):** వర్షం పడిందంటే చాలు..పాఠశాల,అంగన్వాడీ కేంద్రం పరిసరాలు వర్షపు నీటితో నిండిపోయి చిన్న చెరువును తలపిస్తున్నాయి.దీంతో చిన్నారులు,విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కారేపల్లి బీసీ కాలనీలోని ప్రాథమిక పాఠశాల,అంగన్వాడీ కేంద్రం వద్ద ఈ పరిస్థితి నెలకొంది.అంగన్వాడీ కేంద్రానికి ప్రతిరోజూ 15 మంది చిన్నారులతో పాటు నలుగురు గర్భిణులు వస్తుంటారు.అదే ప్రాంగణంలోని ప్రాథమిక పాఠశాలలో ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు 18 మంది విద్యార్థులు చదువుతుండగా,ఇద్దరు ఉపాధ్యాయులు విద్యాబోధన చేస్తున్నారు.వర్షం కురిసిన ప్రతిసారీ పాఠశాల,అంగన్వాడీ కేంద్రం చుట్టూ పెద్దఎత్తున నీరు నిలిచిపోతోంది.సరైన నీటి పారుదల సౌకర్యం లేకపోవడంతో రోజుల తరబడి నీరు నిల్వ ఉంటోందని ఉపాధ్యాయులు చెబుతున్నారు.దీంతో పాఠశాలకు వచ్చే విద్యార్థులు,అంగన్వాడీ చిన్నారులు నీటిలో నుంచే రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.ముఖ్యంగా చిన్నారులు బయటకు రావాలన్నా, కనీస అవసరాల కోసం వెళ్లాలన్నా ఇబ్బందులు తప్పడం లేదని అంగన్వాడీ ఉపాధ్యాయురాలు రఘుపతి,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాళ్లు విజయలక్ష్మి,అనూష తెలిపారు.వర్షపు నీరు నిలిచిపోవడం వల్ల చిన్నారులు జారి పడే ప్రమాదం కూడా ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.సంబంధిత అధికారులు వెంటనే పాఠశాల,అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.లోతట్టుగా ఉన్న ప్రాంగణాన్ని మట్టితో నింపడంతో పాటు వర్షపు నీరు బయటకు వెళ్లేలా సరైన డ్రైనేజీ ఏర్పాటు చేసి,విద్యార్థులు,చిన్నారులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని ఉపాధ్యాయులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఎం ఎల్ సి తాత మదు దిష్టి బొమ్మ దహనం




**టీ మీడియా, సెప్టెంబర్ 11 ,పెబ్బేరు:** వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో మెరుపు ధర్నాతెలంగాణ అసెంబ్లీ స్పీకర్ పై ఎమ్మెల్సీల అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ పెబ్బేరు పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల నిరసన కార్యక్రమం నిర్వహించారు శాశనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై బి ఆర్ ఎస్ ఎం ఎల్ సి తాత మధు చేసిన అనుచిత వాక్యలకు నిరసనగా టి పి సి సి అధ్యక్షులు డి సి సి అధ్యక్షులు వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆదేశాల మేరకు పెబ్బేరు టౌన్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోస్థానిక సుభాష్ చౌరస్తా నుండి ప్రధాన రహదారి మీదుగా డప్పు వాయిద్యాలతో ర్యాలీ చేపట్టిచౌరస్తాలో ఎం ఎల్ సి తాత మధు దిష్టి బొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తశీ చేసారు నాయకులు మాట్లాడుతూ దళిత వ్యతిరేక పార్టీ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులకు ప్రజలు గుణపాఠం చెబుతారని అన్నారు ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా పోరాటాలకు ఏచూరి జీవితం స్ఫూర్తి



⏭ **కారేపల్లి, మాణిక్యారంలో ఘనంగా వర్ధంతి**

**టీ మీడియా,సెప్టెంబర్12,సింగరేణి(కారేపల్లి):** సీపీఐ(ఎం) జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి,అమరజీవి సీతారాం ఏచూరి జీవితం ప్రజా పోరాటాలకు స్ఫూర్తిదాయకమని పార్టీ నాయకులు పేర్కొన్నారు.సీతారాం ఏచూరి వర్ధంతిని పురస్కరించుకుని శనివారం కారేపల్లి,మాణిక్యారం గ్రామాల్లో ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశాల్లో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు,మండల కార్యదర్శి కే.నరేంద్ర,వైరా డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు వజ్జా రామారావు మాట్లాడుతూ సీతారాం ఏచూరి నిరంతర అధ్యయనశీలి,విజ్ఞాన గని అని కొనియాడారు.జాతీయ,అంతర్జాతీయ రాజకీయ పరిణామాలు,సమస్యలపై ఆయన చేసిన విశ్లేషణలు ఎంతో మందికి మార్గదర్శకంగా నిలిచాయని తెలిపారు.రైతాంగం,శ్రామిక ప్రజల సమస్యలు,ప్రభుత్వ ఆర్థిక విధానాలు,విదేశాంగ విధానం,మతతత్వ ముప్పు తదితర అంశాలపై రాజ్యసభలో ఏచూరి చేసిన ప్రసంగాలు అధికార,ప్రతిపక్ష నేతల ప్రశంసలు పొందాయని పేర్కొన్నారు.పార్లమెంటులో ప్రజల సమస్యలను బలంగా వినిపిస్తూ ప్రజల గొంతుకగా నిలిచారని అన్నారు.1996లో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వ ఉమ్మడి కనీస కార్యక్రమం రూపకల్పనలోనూ,2004లో యూపీఏ ప్రభుత్వ ఏర్పాటు సమయంలోనూ ఏచూరి కీలకంగా వ్యవహరించారని గుర్తుచేశారు.దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన ఏచూరి జీవితాంతం లౌకిక,ప్రజాస్వామ్య విలువల పరిరక్షణతో పాటు కార్మికులు,రైతులు,శ్రామిక ప్రజల హక్కుల కోసం కృషి చేశారని పేర్కొన్నారు.ఏచూరి ఆశయాలను కొనసాగిస్తూ ఆయన చూపిన మార్గంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతర పోరాటాలు నిర్వహించడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ముక్కా సీతారాములు,కరపటి సీతారామయ్య,కరపటి లక్ష్మయ్య,పీఎన్ఎం నాయకులు కరకపల్లి రాయమల్లు,డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఆదెర్ల వినయ్‌కుమార్,పాయం వరలక్ష్మి,సీఐటీయూ నాయకులు ఆరెల్లి శ్రీరాములు,కొత్తపల్లి వెంకటేశ్వర్లు,సంపత్,సైదులు,బాబు తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీలకు ఆధార్ తప్పనిసరి కాదు

⏭ **కీలక ఉత్తర్వులు**

**టీ మీడియా,సెప్టెంబర్12, అమరావతి బ్యూరో :** రాష్ట్రంలో ప్రభుత్వ సేవలు, సబ్సిడీలు లేదా లబ్ధి పొందడానికి ఇకపై ఆధార్ కార్డు తప్పనిసరి కాదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రభుత్వ సేవలకు ఆధార్‌ను కేవలం స్వచ్ఛంద ప్రాతిపదికన మాత్రమే తీసుకోవాలని ఆదేశిస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. మీ సేవ కేంద్రాలతో పాటు దివ్యాంగుల సర్టిఫికేట్ల జారీలోనూ ఇదే విధానం వర్తిస్తుందని ప్రభుత్వం తేల్చిచెప్పింది. స్వచ్ఛంద ప్రాతిపదికన మాత్రమే ఆర్థిక, ఇతర సబ్సిడీలు, సంక్షేమ ప్రయోజనాలు, సేవల కోసం దరఖాస్తుదారులు స్వచ్ఛందంగా ఇస్తేనే ఆధార్‌ను తీసుకోవాలి. గుర్తింపు నిర్ధారణకు ప్రత్యామ్నాయాలు: 'మీ సేవ' సహా ఇతర సేవల నమోదు సమయంలో లబ్ధిదారుల గుర్తింపు నిర్ధారణకు ఆధార్ కాకుండా ఇతర ప్రత్యామ్నాయ గుర్తింపు కార్డుల గురించి దరఖాస్తుదారునికి తప్పనిసరిగా వివరించాలి.

సేవల నిరాకరణ వీల్లేదు: కేవలం ఆధార్ కార్డు ఇవ్వలేదనే కారణంతో ఎలాంటి ప్రభుత్వ సేవలను లేదా సంక్షేమ లబ్ధిని నిరాకరించేందుకు వీల్లేదని ప్రభుత్వం గట్టిగా హెచ్చరించింది.

స్వర్ణ గ్రామం, వార్డుల్లో అమలు: రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని 'స్వర్ణ గ్రామం', 'స్వర్ణ వార్డుల్లో' ప్రతి చిన్న అంశంలోనూ ఈ కొత్త విధానాన్ని నిరభ్యంతరంగా అమలు చేయాలని ఆదేశించింది.




# నిషేధిత భూముల గతంలో ఉన్నదే

(మొదటి పేజీ తరువాయి)

పొరపాటున 22ఏలో చేర్చారన్నారు. అధికారులు చేసిన పొరపాటును యుద్ధప్రాతిపదికన సరిదిద్దుతున్నామని చెప్పారు. నిషేధిత జాబితా నుంచి గతంలోనే తొలగిస్తూ ఇచ్చిన జీవో చూపితే వెంటనే తొలగిస్తున్నామన్నారు. ఒక్కరోజులోనే మ్యుటేషన్ చేయటం వల్ల ఎన్నో అక్రమాలు జరిగాయన్న పొంగులేటి, ధరణి పోర్టల్‌లో 80 మాడ్యూల్స్ పెట్టి పేద రైతులను తీవ్రంగా ఇబ్బంది పెట్టారని మండిపడ్డారు. ఇప్పుడు భూభారతి చట్టంలో 80 మాడ్యూల్స్‌కు బదులు కేవలం 5 మాడ్యూల్స్ పెట్టామన్నారు. 22ఏ నుంచి తొలగించి పేదలకు ఇచ్చాం ఈ ఏడాది ఆగస్టు 31 నాటికి మొత్తం 1,02,05,250 ఎకరాల భూములు నిషేధిత జాబితాలో ఉన్నాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సభకు వివరించారు. 22ఏలోని ప్రభుత్వ వ్యవసాయ భూములు 96,36,777 ఎకరాలు ఉన్నాయన్నారు. ప్రైవేటు వ్యవసాయ భూమి 3,73,930 ఎకరాలు ఉందని వివరించారు. వ్యవసాయేతర భూమి 1,94,543 ఎకరాలున్నట్లుగా సభలో వివరించారు. ఇవి కాకుండా ఎండోమెంట్ భూములు 5,12,792 ఎకరాలు ఉన్నట్లు చెప్పారు.

# అనుమానాస్పద లింక్ క్లిక్ చేసి



● రూ. 93 వేలు పోగొట్టుకున్న వ్యక్తి

**టీ మీడియా ,సెప్టెంబర్ 12 ,ఆళ్లపల్లి :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండలంలో ఒక ఆందోళనకరమైన సైబర్ నేరం వెలుగులోకి వచ్చింది. తెలియని నంబర్ నుండి వచ్చిన లింక్‌ను క్లిక్ చేసినందుకు ఒక వ్యక్తి తన కష్టార్జితాన్ని దారుణంగా పోగొట్టుకున్నాడు. ఆళ్లపల్లికి చెందిన కొమ్ము జగదీష్ మొబైల్ ఫోన్‌కు ఇటీవల ఆన్లైన్ లింక్ వచ్చింది. అది ఏంటో తెలుసుకుందామనే ఉద్దేశంతో ఆయన ఆ లింక్‌పై క్లిక్ చేశారులింక్ క్లిక్ చేసిన వెంటనే ఆయన ఫోన్ సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లి హ్యాక్ అయింది.హ్యాకర్లు ఆయన ఫోన్‌లోని పేమెంట్ యాప్ ద్వారా విడతలవారీగా రూ. 93,000 నగదును వేరే ఖాతాలోకి అక్రమంగా బదిలీ చేసుకున్నారు తన ఖాతా నుండి డబ్బులు మాయమైన విషయాన్ని ఆలస్యంగా గుర్తించిన బాధితుడు కొమ్ము జగదీష్ శుక్రవారం రోజున ఆళ్లపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు.ఈ ఘటనపై ఆళ్లపల్లి ఎస్సై ఎం. సోమేశ్వర్ స్పందిస్తూ సైబర్ క్రైమ్ కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం డబ్బు ఏ ఖాతాలోకి బదిలీ అయింది అనే కోణంలో పోలీసు బృందం దర్యాప్తు వేగవంతం చేసింది.వాట్సాప్ లేదా మెసేజ్‌ల ద్వారా వచ్చే ఉచిత ఆఫర్లు, ఉద్యోగాలు లేదా లటరీల పేరుతో వచ్చే అనుమానాస్పద ఎట్టి పరిస్థితుల్లోనూ క్లిక్ చేయవద్దు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫిర్యాదు చెయ్యాలి అని ఎస్సై ఎం సోమేశ్వర్ తెలిపారు.

# మంత్రాలు చేసే వ్యక్తి దారుణ హత్య.?

**టీ మీడియా, సెప్టెంబర్ 12 ,ఆళ్లపల్లి:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఆళ్లపల్లి మండలం, మార్కోడు గ్రామపంచాయతీ పరిధిలోని సుద్దరేవు గ్రామం.పూనేం రామ్ నారాయణ (50). ఈయన వలస గొత్తికోయ తెగకు చెందినవారు. గత నాలుగు సంవత్సరాలుగా సుద్దరేవు గ్రామంలో నివాసం ఉంటున్నారుదయ్యం పట్టిందని భావించిన వారికి, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి మంత్రాలు, పూజలు చేసి నయం చేస్తాడని స్థానికులు తెలిపారు.శనివారం మర్రోడు కిన్నెరసాని వాగు ఒడ్డున రామ్ నారాయణ మృతదేహంగా కనిపించాడు.మృతుడి ఛాతీపై కత్తితో దాడి చేసినట్లు ఆనవాళ్లు కనిపిస్తుండటంతో హత్య చేసి ఉంటారనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సబ్ ఇన్ స్పెక్టర్ (రా×) సోమేశ్వర్ మాట్లాడుతూ, ప్రాథమికంగా ఇది కత్తితో చేసిన దాడిలా



కనిపిస్తోందని, పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాత మృతికి గల అసలు కారణం మరియు పూర్తి వివరాలు వెల్లడవుతాయని తెలిపారు.

# పంట కాలువలో పడి వ్యక్తి మృతి



**టీ మీడియా,సెప్టెంబర్12,సింగరేణి(కారేపల్లి):**
ప్రమాదవశాత్తు పంట కాలువలో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన కారేపల్లి మండలం పేరుపల్లిలో శనివారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. పేరుపల్లి పాత కేసీఆర్ కాలనీకి చెందిన పోలబోయిన వెంకన్న (రాయుడి)(43) చిన్నకట్టుగూడెంలో ఓ రైతు వద్ద పాలేరుగా పనిచేస్తున్నాడు.శుక్రవారం ఇంటి నుంచి వెళ్లిన వెంకన్న రాత్రి అయినప్పటికీ తిరిగి ఇంటికి రాలేదు.కుటుంబ సభ్యులు పరిసర ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించలేదు.శనివారం ఉదయం పేరుపల్లి సమీపంలోని నాగరాజుకట్టు నుంచి పేరుపల్లి పెద్దచెరువుకు వెళ్లే పంట కాలువలో వెంకన్న మృతదేహం కనిపించింది.కాలువ వద్దకు వెళ్లిన సమయంలో ప్రమాదవశాత్తు అందులో పడి మృతి చెంది ఉండవచ్చని స్థానికులు భావిస్తున్నారు.వెంకన్న మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు.

# ఆలోచనలకు రెక్కలు... ఆవిష్కరణలకు వేదిక

**టి మీడియా, సెప్టెంబర్12, ఖమ్మం రూరల్:**
ప్రియదర్శిని మహిళా ఇంజనీరింగ్ కళాశాల (స్వయంప్రతిపత్తి) ప్రాంగణంలో ఇన్‌స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో స్మార్ట్ ఇండియా ఇంటర్నల్ హ్యాకథాన్--2026 కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలు, సాంకేతిక నైపుణ్యాలు, సమస్య పరిష్కార సామర్థ్యాలను పెంపొందించడంతో పాటు దేశ అభివృద్ధికి ఉపయోగపడే వినూత్న పరిష్కారాలను రూపొందించడమే ఈ హ్యాకథాన్ ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు.కళాశాల చైర్మన్ కేటపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ, విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తక పరిజ్ఞానానికే పరిమితం కాకుండా సమాజం ఎదుర్కొంటున్న వాస్తవ సమస్యలను గుర్తించి, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ వినూత్న పరిష్కారాలను రూపొందించాలని అన్నారు. ఇలాంటి హ్యాకథాన్‌లు విద్యార్థుల్లో ఆవిష్కరణ, నాయకత్వం, బృందపని, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు భవిష్యత్తులో స్టార్టప్‌లు, పరిశ్రమల రంగాల్లో రాణించేందుకు దోహదపడతాయని తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ డా. బత్తుల గోపాల్ మాట్లాడుతూ, స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసేందుకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. మొత్తం 45 బృందాలు పాల్గొనగా, ప్రతిభ కనబరిచిన 10 బృందాలు స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ జాతీయ స్థాయి పోటీలో పాల్గొనేందుకు ఎంపికయ్యాయి. మొదటి మూడు స్థానాల్లో నిలిచిన బృందాలను అభినందించడంతో పాటు, హ్యాకథాన్‌లో పాల్గొన్న విద్యార్థులందరికీ ధ్రువపత్రాలను అందజేశారు. విద్యార్థుల సృజనాత్మకత, బృందపని, సమస్య పరిష్కార నైపుణ్యాలను ప్రిన్సిపాల్ ప్రశంసిస్తూ, భవిష్యత్తులో జాతీయ స్థాయి హ్యాకథాన్‌లలో మరిన్ని విజయాలు




సాధించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి వజ్రాల, డేటా సర్వీసెస్ లీడ్, ఐ క్యూ ఎన్ వై ఎక్స్ టెక్నాలజీస్, హైదరాబాద్, మాట్లాడుతూ, హ్యాకథాన్‌లు విద్యార్థుల్లో సమస్యలను గుర్తించడం, పరిష్కార మార్గాలను అన్వేషించడం, సాంకేతిక పరిజ్ఞానాన్ని అన్వయించడం, బృందంగా పనిచేయడం వంటి నైపుణ్యాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని, తెలిపారు.ఈ సందర్భంగా మృదులా రెడ్డి దగ్గుల, సీనియర్ డెవ్‌ఆప్స్ ఇంజనీర్, ఐ క్యూ ఎన్ వై ఎక్స్ టెక్నాలజీస్, హైదరాబాద్, మాట్లాడుతూ, ఆధునిక సాఫ్ట్‌వేర్ పరిశ్రమలో డెవ్‌ఆప్స్, ఆటోమేషన్, క్లౌడ్ టెక్నాలజీలు, నిరంతర అభివృద్ధి కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. హ్యాకథాన్‌ల ద్వారా విద్యార్థులు తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆచరణలో పెట్టడంతో పాటు బృందంగా పనిచేయడం, సమయపాలన, సమస్యలను విశ్లేషించి పరిష్కరించడం వంటి నైపుణ్యాలను పెంపొందించుకోవచ్చని అన్నారు.
కళాశాల అకడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకట రమణ మాట్లాడుతూ, హ్యాకథాన్‌లు విద్యార్థుల్లో సృజనాత్మకత, పరిశోధనా దృక్పథం, బృందంగా పనిచేసే సామర్థ్యాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. విద్యార్థులు కొత్త ఆలోచనలను నిర్భయంగా ఆవిష్కరించి, సాంకేతికతను సమాజ ప్రయోజనానికి వినియోగించాలని పిలుపునిచ్చారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలను విద్యార్థులు అభివృద్ధి చేసుకోవచ్చని అన్నారు. కార్యక్రమంలో కళాశాల హెచ్ఓడీలు, ఐఐసీ సమన్వయకర్త వి. నాగరాజు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు తమ వినూత్న ఆలోచనలు, ప్రాజెక్టులు, సాంకేతిక పరిష్కారాలను ప్రదర్శిస్తూ ఎక్స్‌ప్లోర్ -- ఇన్నోవేట్ -- సాల్వ్ అనే స్ఫూర్తితో హ్యాకథాన్‌లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# వినాయక మండపాలకు ఉచిత విద్యుత్

● ఈ ఈ అచ్చుతాచారి

**టీ.మీడియా,సెప్టెంబర్12 ,చింతూరు:**
వినాయక చవితి పండుగ సందర్భంగా ఏర్పాటు చేయబడే వినాయక మండపాలకు ఎ పి ఈ పి పీడీసీల్ ద్వారా ఉచిత విద్యుత్ సరఫరా కల్పించబడుతుందని రంపచోడవరం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.అచ్యుత చారి తెలిపారు.ఉచిత విద్యుత్ సౌకర్యం పొందదలచిన వినాయక మండప నిర్వాహకులు ఎ పిపిపీడీసీల్ ఈస్టన్ పవర్ వెబ్సైట్లో ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు నమోదు చేసుకోవలెనన్నారు.నిబంధనలు,భద్రతా ప్రమాణాలు, శాఖ మార్గదర్శకాలు పాటించిన అర్హత మండపాలకు ఉచిత విద్యుత్ సరఫరా అందించబడుతుందన్నారు.మండప నిర్వాహకులు తాత్కాలిక వైరింగ్,విద్యుత్ పరికరాల ఏర్పాటు సమయంలో భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.విద్యుత్ స్తంభాలు, తీగలు, ట్రాన్స్ ఫార్మర్లకు సురక్షిత దూరం పాటించాలన్నారు. అనధికారిక కనెక్షన్లు తీసుకోవడం చట్ట శిక్షార్హమని తెలిపారు.విద్యుత్ సంబంధిత సమస్యలు లేదా అత్యవసర పరిస్థితులు తలెత్తిన



యెడల వెంటనే సమీప విద్యుత్ కార్యాలయాన్ని లేదా ఎ పి ఈ పీడీసీల్ సిబ్బందిని సంప్రదించలని అన్నారు.ప్రజల సహకారంతో వినాయక చవితి ఉత్సవాలు సురక్షితంగా, విజయవంతంగా నిర్వహించబడాలని ఎ పి ఈ పీడీసీల్ కోరుతున్నట్లు తెలిపారు.

# మండల సమీక్ష సమావేశం

● అశ్వాపురం సర్పంచ్ గళం

**టీ మీడియా, సెప్టెంబర్ 12, అశ్వాపురం:**
అశ్వాపురం మండల స్థాయి సమీక్ష సమావేశం స్థానిక ఎంపీడీవో ముత్యాలరావు ఆధ్వర్యంలో, ప్రత్యేక అధికారి అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సమావేశానికి మండలంలోని వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు, సిబ్బంది, అలాగే మండల పరిధిలోని అన్ని గ్రామపంచాయతీల సర్పంచులు పాల్గొన్నారు.
సమావేశంలో మండలంలోని గ్రామపంచాయతీల అభివృద్ధి, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, డ్రైనేజీలు, అంగన్వాడీ కేంద్రాలు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు.ఈ సందర్భంగా అశ్వాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ బాణోత్ సదర్ లాల్ అశ్వాపురం గ్రామానికి సంబంధించిన పలు ప్రధాన సమస్యలను ప్రత్యేక అధికారి దృష్టికి తీసుకువచ్చారు.ముఖ్యంగా అశ్వాపురం గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి ప్రభుత్వ స్థలం కేటాయించాలని సర్పంచ్ కోరారు. గ్రామపంచాయతీకి సొంత భవనం ఉండటం ద్వారా పరిపాలనా కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.అదేవిధంగా అశ్వాపురం గ్రామంలోని నాలుగు అంగన్వాడీ కేంద్రాలకు ప్రభుత్వ స్థలాలు లేకపోవడంతో ప్రస్తుతం అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలకు ప్రభుత్వ స్థలాలు కేటాయించి, నూతన శాశ్వత భవనాల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని కోరారు.అశ్వాపురం నుంచి గొందిగూడెం వైపు నిర్మించిన నూతన బీటీ రోడ్డు విస్తరణ సందర్భంగా గ్రామంలోని సైడ్ డ్రైనేజీలు, కాలువలు, కల్వర్టులు దెబ్బతిన్న విషయాన్ని సర్పంచ్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. దీంతో వర్షపు నీరు సక్రమంగా వెళ్లేందుకు ఇబ్బందులు




ఏర్పడుతున్నాయని, గ్రామపంచాయతీపై అదనపు ఆర్థిక భారం పడుతోందని వివరించారు.దెబ్బతిన్న డ్రైనేజీలు, కాలువల పునరుద్ధరణకు జేసీబీ పనులకు సుమారు రూ లక్షయ్యాభైవేలు, కొత్త కల్వర్టుల నిర్మాణానికి సుమారు రూ ఎనిమిది లక్షలు అవసరమవుతాయని తెలిపారు. రోడ్డు విస్తరణ కారణంగా దెబ్బతిన్న మౌలిక వసతులను పునరుద్ధరించేందుకు సంబంధిత శాఖల ద్వారా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.అదేవిధంగా మండలంలో హ్యాండ్‌బోర్ మరమ్మతులకు ప్రత్యేక మెకానిక్ లేకపోవడం వల్ల గ్రామపంచాయతీలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని సర్పంచ్ తెలిపారు. ప్రైవేట్ వ్యక్తులతో మరమ్మతులు చేయించుకోవాల్సి రావడంతో ఒక్కో హ్యాండ్‌బోర్ రిపేర్‌కు సుమారు రూ.రెండువేల ఐదువందలవరకు ఖర్చు అవుతోందని వివరించారు. మండల స్థాయిలో హ్యాండ్‌బోర్ మెకానిక్‌ను నియమించి, అన్ని గ్రామపంచాయతీలకు సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.సర్పంచ్ ప్రస్తావించిన సమస్యలపై స్పందించిన ప్రత్యేక అధికారి హ్యాండ్‌బోర్ మెకానిక్ నియామకానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే ఇతర సమస్యలను సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో సూచించారు. గ్రామస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మండల స్థాయిలో చర్చించి పరిష్కార మార్గాలు చూపేందుకు ఈ సమీక్ష సమావేశం ఉపయోగకరంగా నిలిచింది.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ముత్యాలరావు, ప్రత్యేక అధికారి వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, సిబ్బంది, మండలంలోని అన్ని గ్రామపంచాయతీల సర్పంచులు పాల్గొన్నారు.

# డబ్బుల కోసం బెదిరింపులు





● యువకుడి ఆత్మహత్య

**టీ.మీడియా.సెప్టెంబర్12. ముదిగొండ :**
డబ్బుల కోసం కొందరు వ్యక్తులు చేసిన బెదిరింపులు తట్టుకోలేక ఓ యువకుడు బలవన్మరణానికి పాల్పడిన విషాద ఘటన ముదిగొండ మండల కేంద్రంలో చోటుచేసుకుంది.పోలీసుల కథనం ప్రకారం... ముదిగొండ గ్రామానికి చెందిన మెట్టల గోపయ్య (తండ్రి: పుల్లయ్య) కుమారుడైన మెట్టల వినయ్ కుమార్ (21) శుక్రవారం సాయంత్రం 7:30 గంటల సమయంలో తన ఇంట్లో జి.ఎ వైర్‌తో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. శనివారం ఉదయం 10 గంటలకు మృతుడి తండ్రి గోపయ్య పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.తన కుమారుడు వినయ్ కుమార్ ఆత్మహత్యకు ముందు ఒక మరణ వాంగ్మూలం (సూసైడ్ నోట్) రాసి ఉంచాడని తండ్రి ఫిర్యాదులో పేర్కొన్నారు. నూకల నాగేశ్వర్ రావు, అజీజ్ అనే వ్యక్తులు డబ్బుల కోసం తన కుమారుడిని తీవ్రంగా వేధించారని, డబ్బులు ఇవ్వకపోతే చంపేస్తామని బెదిరించడం వల్లే మనస్తాపానికి గురై వినయ్ కుమార్ ఆత్మహత్య చేసుకున్నాడని సదరు లేఖ ఆధారంగా ఫిర్యాదులో వివరించారు. తన కుమారుడి మరణానికి కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.ముదిగొండ పోలీస్ ఇన్స్పెక్టర్ మురళి గారి ఆదేశాల మేరకు ఎస్.ఐ హరిత కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రస్తుతం నిందితులు ఇద్దరూ పరారీలో ఉన్నారని, వారి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేసినట్లు పోలీసులు తెలిపారు.